GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 252 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 11-2025 | పేజీలు : 3

Sri Chaitanya Educational Institutions

తల్లి లాంటి శిక్షణ తండ్రి లాంటి రక్షణ

## చైతన్య విద్యా సంస్థలపై ఐటి దాడులు

**టి మీడియా, మార్చి 10 ,హైదరాబాద్ :**

దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై ఐటి సోదాలు చేపట్టారు.. తెలంగాణ , ఏపీ , ఢిల్లీ , ముంబై , బెంగుళూరు , చెన్నై లో ఏకకాలంలో ఐటి అధికారులు నేటి ఉదయం నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగినట్టు అధికారులు గుర్తించినట్టు సమాచారం. కాగా నీట్, జేఈఈ వంటి పరీక్షల కోసం ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలో జాయిన్ చేస్తూ ఉంటారు. అయితే గత కొంతకాలంగా ఈ కళాశాలల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటంతో పలువురు తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రానికి భారీగా ఫిర్యాదులు చేశారు. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వ అధికారులు ఏకకాలంలో దేశంలోని పలు నగరాలలో ఉన్న ఈ కాలేజీలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలు కాలేజీలకు అనుమతులు లేవని, హాస్టల్ భవనాలకు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని తేలింది. అదేవిధంగా పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# సందర్భం వస్తే ఆమరణ దీక్ష చేస్తా



## ప్రణయ్ హత్య కేసు

- ఏ2 సుభాష్ శర్మకు ఉరి శిక్ష
- మిగిలిన నిందితులకు జీవిత ఖైదు

**టి మీడియా, మార్చి 10 ,నల్గొండ :**



ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2 అయిన సుభాష్ శర్మకు న్యాయస్థానం మరణ శిక్ష విధించింది. మిగిలిన నిందితులకు జీవిత ఖైదు ఖరారు చేసింది. తన కుమార్తెను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు అనే వ్యక్తి 2018 సెప్టెంబర్ 14న సుపారీ గ్యాంగ్‌తో యువకుడు ప్రణయ్‌ను హత్య చేయించాడు. కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు విచారణ పూర్తి చేసి, 8 మందిని నిందితులుగా పేర్కొంటూ న్యాయస్థానంలో 2019లో ఛార్జిషీట్? దాఖలు చేశారు. 6 ఏళ్లకు పైగా కోర్టులో విచారణ సాగగా, ఇటీవలే

మిగతా 3లో..

## ఢిల్లీ కి99 సార్లైనా పోతాం తప్పేంటి?

## కేసీఆర్‌ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చా

### మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**టీ మీడియా, మార్చి 10, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు.సందర్భం వస్తే ఆమరణ దీక్ష చేస్తా అన్నారు . కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు సీఎం రేవంత్.ఇక కిషన్‌రెడ్డిపైనా రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారురాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు.



### అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలి

బడ్జెట్‌లో ప్రాజెక్టులకు కేటాయించే నిధులు పరిమితంగానే ఉంటాయన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని గతంలో మోదీ హామీ ఇచ్చినందునే తాము అడుగుతున్నామని స్పష్టం చేశారు. మెట్రో తానే తెచ్చానన్న కిషన్ రెడ్డి చెబుతున్నందునే తాము నిధులు తీసుకురమ్మని కోరుతున్నట్లు వివరించారు. జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణకు అడ్డు పడుతున్నది ఈటెల రాజేంద్రనేకదా అని ఎదురు ప్రశ్నించారు. భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నప్పుడు కేంద్ర అధికారులుకానీ, మంత్రులుకానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి చర్చించాలి కదా అని నిలదీశారు. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కూడా ఎందుకు కిషన్ రెడ్డి హాజరు కావడంలేదని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్ బాధపడతాడనే కిషన్ రెడ్డి రాలేదా ? అని నిలదీశారు. హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధినే అన్ని ప్రాంతాలకు విస్తరించాలని తాము భావిస్తున్నామని పేర్కొన్నారు.

### కేసీఆర్‌ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చా

తాము కులగణన చేసినందునే ఇతర పార్టీలు సైతం సామాజిక సమతుల్యత పాటించాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. తాము 39 సార్లు కాకుంటే 99 సార్లు పోతాం ఢిల్లీకి పోతాం తప్పేంటని ప్రశ్నించారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. సందర్భం వచ్చినప్పుడు తాము ఢిల్లీలో ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్?పై విమర్శలు చేయడానికి ప్రత్యేక హోదా ఎందుకని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి స్థాయిలో తాను సరిపోనా అని నిలదీశారు. తాను పీసీసీ అధ్యక్షుడుగా కేసీఆర్?ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చానని స్పష్టం చేశారు.

### ఏపీతో సమస్య వచ్చేది కాదు

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7.11 లక్షల కోట్లు మొత్తానికి నెలకు రూ.6500 కోట్లు అప్పులు కడుతున్నామన్నారు. రెండో పంట సాగు అంచనాకు మించి 55లక్షల హెక్టర్లలో సాగు అయ్యినట్లు వివరించిన సీఎం అందుకే అక్కడక్కడ నీటి కొరత ఏర్పడిందన్నారు. మేడిగడ్డ నీరు లేకుండానే అత్యధికంగా పంట సాగు చేసామన్న ఆయన తాను చెప్పేది అంతా అధికారిక లెక్కనేనని వివరణ ఇచ్చారు. పదేండ్లు కాలంలో కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టి ఉంటే ఇప్పుడు ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదని వ్యాఖ్యానించారు.మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవమే కానీ బీజేపీ నాయకుడిలా ఆయన మాట్లాడితే ఎలా అని నిలదీశారు. గతంలో ఎప్పుడో ఇచ్చిన నోటిఫికేషన్లకు ఇప్పటి ఎస్సీ వర్గీకరణ వర్తించదని, ఏదైనా చెయ్యాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని వివరించారు. తాను వర్గీకరణ చేస్తే ఏలా అన్యాయం జరిగిందని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎం మాట్లాడుతున్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు.



## ఎంపీ కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన లేదు

- స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

**టీ మీడియా, మార్చి 10,ఢిల్లీ :**

దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు సంబంధించి పార్లమెంటు సభ్యులకు గతంలో ఇచ్చిన ఎంపీ కోటాను పునరుద్ధరణ అంశంపై కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. కేవీల్లో ప్రవేశాలకు సంబంధించి ఎంపీ కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ లేదని తేల్చి చెప్పింది. లోక్‌సభ ) లో జేడీయూ ఎంపీ రాంప్రీత్ మండల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తూ బదిలీ అయ్యే ఉద్యోగుల పిల్లల విద్యావసరాలను తీర్చేందుకు కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటయ్యాయని తన సమాధానంలో మంత్రి పేర్కొన్నారు. కేవీల ద్వారా దేశవ్యాప్తంగా ఒకే రకమైన విద్య అందుతుందని వెల్లడించారు. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ప్రవేశాల్లో ఉండే ఎంపీ కోటా సహా పలు ప్రత్యేక ప్రావిజన్లను గతంలో ఉపసంహరించుకుందని తెలిపారు. ఈ ప్రత్యేక కోటాలు తరగతి గది సంఖ్యకు మించి ఉండటంతో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి అధికంగా ఉండేదని వెల్లడించారు.

అందుకే తరగతి గదిలో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి ఆరోగ్యకరంగా ఉండేలా చూడటం, వ్యవస్థలో గుణాత్మక మార్పు తీసుకురావాలన్న జాతీయ విద్యా విధానం లక్ష్యానికి అనుగుణంగా ఉత్తమ అభ్యాసన ఫలితాలు సాధించేందుకు ఈ ప్రత్యేక కోటాలను తొలగించారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ కేంద్రం వద్ద లేదని విద్యాశాఖ మంత్రి స్పష్టం చేశారు. కాగా కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు విద్యార్థులను సిఫార్సు చేసే పలు ప్రత్యేక కోటాలను కేంద్రం 2022 ఏప్రిల్‌లో రద్దు చేసింది.

## అమెరికా ఆర్థిక మాంద్యంలోకి వెళ్తోందా?

- తోసిపుచ్చని ట్రంప్
- ఫైనల్ ప్లాన్ అదేనట

**టీ మీడియా, మార్చి 10,ఢిల్లీ :**



అధికారంలోకి వచ్చీ రాగానే పలు దేశాలపై ఎడాపెడా సుంకాలు విధిస్తున్న డొనాల్డ్ ట్రంప్ వైఖరితో అమెరికాకే నష్టం జరుగుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. అమెరికా పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై 25 శాతం అదనపు సుంకాలు విధించిన ట్రంప్ చైనాపై 20శాతం సుంకాలను అమల్లోకి తెచ్చారు. దీంతో ఆయా దేశాలు అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించాయి. మెక్సికో, కెనడాలపై విధించిన టారిఫ్‌లను వాయిదా వేసిన ట్రంప్ ఏప్రిల్ 2 నుంచి మాత్రం అన్ని దేశాలపై సుంకాలు అమల్లోకి వస్తాయని చెబుతున్నారు.ట్రంప్ సుంకాలు విధించే దేశాల జాబితాలో భారత్ కూడా ఉంది. ట్రంప్ దూకుడుతో అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రతికూలతను ఎదుర్కొంటోంది. గతవారం అమెరికా మార్కెట్లు భారీగా నష్టపోయాయి. ద్రవ్యోల్బణం ప్రభావంతో అమెరికాలో ఇప్పటికే వినిమయం తగ్గింది. గత నెలలో అమెరికా వినిమయ మార్కెట్ రెండేళ్ల కనిష్టానికి పతనమైంది. సుంకాలు అమలులోకి వస్తే ధరలు మరింత పెరుగుతాయనే భయాలు నెలకొన్నాయి.

### ట్రంప్- తగ్గేదేలే?

ప్రభుత్వ రంగ విభాగాల్లో లేఆఫ్‌లు కూడా ఆర్థిక అనిశ్చితికి కారణంగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అమెరికా వృద్ధిరేటు 2.4 శాతానికి తగ్గొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అట్లాంటా ఫెడరల్ రిజర్వు మోడల్ కూడా ఈ మేరకు సంకేతాలు ఇచ్చింది. ట్రంప్ మాత్రం తగ్గేదేలేదంటున్నారు. టారిఫ్‌ల కారణంగా ధరలు పెరుగుతాయనే ఆందోళనను తోసిపుచ్చారు. ఆర్థిక మాంద్యం వచ్చే అవకాశాలను మాత్రం ట్రంప్ తోసిపుచ్చలేదు. అంతిమంగా అమెరికాకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ సుంకాలపై స్పందించారు. ఏప్రిల్ 2 నుంచి పరస్పర సుంకాలు అమల్లోకి వస్తాయన్న ఆయన మనపై ఎంత టారిఫ్‌లు విధిస్తే మనమూ వారి నుంచి అంతే వసూలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఆర్థికమాంద్యం తలెత్తే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఇలాంటి అంచనాలను తాను ఇష్టపడనని చెప్పారు. ఎన్నో సంస్కరణలు చేపడుతున్నామన్న ట్రంప్ అమెరికాలోకి సంపదను తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇది చాలా పెద్ద అంశం కావడం వల్ల కొంత సమయం పడుతుందన్నారు.

### ఫైనల్ ప్లాన్ అదే

"వందల బిలియన్ డాలర్లను టారిఫ్‌ల రూపంలో మనం తీసుకుంటాం. అందువల్ల మనం మరింత ధనికులుగా మారతాం. ఆ డబ్బునంతా ఎక్కడ ఖర్చు పెడతామో నీకు తెలియదు. నువ్వు చూస్తూ ఉండు, మేము భారీగా ఉద్యోగాలు కల్పిస్తాం, పరిశ్రమలను తెరుస్తాం. ఇది చాలా గొప్పగా ఉంటుంది." అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

### ఆర్థిక మాంద్యం తప్పదా?

సాధారణంగా ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, నిరుద్యోగం పెరిగిపోవడం ఆర్థికమాంద్యానికి దారితీస్తాయి. ప్రస్తుతం అమెరికాలో నిరుద్యోగ రేటు ఎక్కువగా ఉంది. ప్రతీకార సుంకాలు ధరల పెరుగుదలకు దారితీస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ట్రంప్ యంత్రాంగం అంతా బాగానే ఉంటుందని చెబుతోంది. కొవిడ్ 19 కారణంగా 2020లో అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంది. ఆ సమయంలో వ్యాపారాలు మూతపడడం వల్ల ఆర్థిక వ్యవస్థ స్తంభించింది. ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కోల్పోయారు.



## అధికారులు సమన్వయంతో పని చేయాలి

- మంత్రులు ఉత్తమ్, తుమ్మల
- సమర్థవంతంగా నీటి నిర్వహణ జరగాలి

**టీ మీడియా, మార్చి 10, హైదరాబాద్ బ్యూరో :**

రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూలి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు

3లో..

## ఫామ్‌హౌస్ నుంచి ప్రజాక్షేత్రంలోకి...

- ఉద్యమ పంథాలో విజృంభణ
- బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్

**టీ మీడియా, మార్చి 10, హైదరాబాద్ బ్యూరో :**



ఒకవైపు సిల్వర్ జూబ్లీ పండుగ.. మరోవైపు పొలికేక అజెండా. ఇక సమరమే అంటూ కారు హారన్ మోగింది. మళ్లీ ఉద్యమ పంథాలో విజృంభించాలని కేసీఆర్ వ్యూహ రచన చేశారా ఉన్నట్టుండి జనంలోకి వెళ్లాలనే నిర్ణయం వెనుక ఎత్తుగడ ఏంటి వరంగల్‌లో భారీ బహిరంగ సభ ఏ వ్యూహంతో టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా వున్న బీఆర్ఎస్.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలపై ఫోకస్ పెట్టడం ద్వారా పొలిటికల్ అటెన్షన్‌ను క్రియేట్ చేసిందా? ఇక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా లేదా. అనేది మరో హాట్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రంగంలోకి దిగారు.. దీంతో సారొస్తారొస్తారు.. అని గులాబీ దళం మాంచి జోష్ మీదున్నది. ఫామ్‌హౌస్ నుంచి ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారనే సంకేతాలొచ్చాయి. ఏప్రిల్ 17న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీ నేతలతో జరిగిన భేటీలో కీలక సూచనలు చేశారు కేసీఆర్. ప్రజాపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం ద్వారా మళ్లీ ఉద్యమ పంథాలో విజృంభించాలని పథక రచన చేశారా? అందులో భాగంగానే పోరుగడ్డ ఓరుగల్లును పొలిటికల్ పొలికేకకు వేదికగా నిర్ణయించారా? ఇదంతా ఒక వైపు. అంతకన్నా ముందు అసెంబ్లీ సమావేశాలకు కేసీర్ హాజరు కాబోతున్నారనే చర్చ మరో ఎత్తు

3లో..

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

- కూటమి అభ్యర్థుల నామినేషన్

**టి మీడియా, మార్చి 10, అమరావతి :**




ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు నేడు నామినేషన్ దాఖలు చేశారు. తెలుగుదేశం తరఫున కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడులు నామినేషన్ దాఖలు చేయగా, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు నామినేషన్ వేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అభ్యర్థులకు మద్దతుగా మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, పీతాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు.జోన్ 4 పరిధిలో గత ఎన్నికల్లో టిక్కెట్లు సర్దుబాటులో తలెత్తిన ఇబ్బందులకు ఎమ్మెల్సీ ఎంపికతో న్యాయం చేశారని టీడీపీ

3లో..

## అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులు

- మంత్రుల కమిటీ కీలక నిర్ణయాలు

**టీ మీడియా, మార్చి 10, అమరావతి:**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా చేసే భూకేటాయింపుల విషయంలో గతంలో ఉన్న విధానాన్నే కొనసాగిస్తామని మంత్రుల కమిటీ స్పష్టం చేసింది. రాజధాని అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో మంత్రుల కమిటీ సమావేశమైంది. రాష్ట్ర ఆర్థిక %ఒ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, మంత్రులు కొల్లు రవీంద్ర,

3లో..

# అమెరికాలో భారత సంతతి విద్యార్థిని మిస్సింగ్

**టీ మీడియా, మార్చి 10, ఢిల్లీ:**





అమెరికాలో భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి(20) మిస్సింగ్ కలకలం రేపుతోంది. కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లిన సుదీక్ష ఓ బీచ్ దగ్గర అదృశ్యమైంది. రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు.. ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సుదీక్ష వర్జీనియాలో పిట్స్‌బర్గ్ యూనివర్సిటీలో చదువుకుంటోంది. అయితే, గత వారం ఆమె తన ఫ్రెండ్స్‌తో కలిసి కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లారు. ఈ క్రమంలో మార్చి 6న స్థానికంగా ఉన్న రియూ రిపబ్లికా రిసార్ట్ దగ్గర బీచ్ మిస్ అయినట్లు ఫ్రెండ్స్ చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా సెర్చింగ్ చేస్తున్నారు. అయితే సుదీక్ష ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత వారం ఆమె తన స్నేహితులతో కలిసి కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లారు. ఐదుగురు అమ్మాయిలతో కలిసి డొమినికన్ రిపబ్లిక్‌లోని ప్రముఖ పర్యటక పట్టణమైన ప్యూంటా కానా ప్రాంతానికి వెళ్లారు. ఈ క్రమంలో మార్చి ఆరో తేదీన స్థానికంగా ఉన్న రియూ రిపబ్లికా రిసార్ట్ వద్ద బీచ్ వెంట నడుచుకుంటూ కనిపించారు. ఆ తర్వాత ఆమె తిరిగి రాకపోవడంతో స్నేహితులు ఆందోళనకు గురై పోలీసులను సంప్రదించారు. సముద్ర తీరం వద్ద, సముద్రం లోపల డ్రోన్లు, హెలికాప్టర్లతో గత నాలుగు రోజులుగా ఆమె కోసం వెతుకుతున్నారు. ఇప్పటివరకు ఏ ఆచూకీ లభించకపోవడంతో బహుశా ఆమె బీచ్‌లో కొట్టుకుపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.సుదీక్ష మిస్సింగ్‌పై ఆమె తండ్రి కోణంకి సుబ్బరాయుడు స్పందించారు. తప్పిపోయిన సుదీక్ష కోసం పోలీసులు గాలిస్తున్నారని సుబ్బరాయుడు చెప్పారు. రిసార్ట్ పరిసరాలు, సముద్రం వద్ద గాలింపు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా కిడ్నాప్, మానవ అక్రమ రవాణా వంటి అవకాశాలను కూడా పరిశీలించాలని పోలీసులను కోరామని సుబ్బరాయుడు తెలిపారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, మార్చి 10,వనపర్తి బ్యూరో :**




వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డీఎంహెచ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్పిసిసీహెచ్ - హీట్ వేవ్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని, అత్యవసర పనులు ఉంటే మాత్రమే మధ్యాహ్నం బయటకు వెళ్లాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఎండల తీవ్రతపై అప్రమత్తమై తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బయటకు వెళ్ళినప్పుడు తాగునీరు వెంట తీసుకెళ్లాలని, వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని సూచించారు. అదేవిధంగా, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఆరు బయట పనిచేసే కార్మికులు ఎండల నుంచి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేళల్లో బయటికి వెళ్లే సమయంలో కాటన్ దుస్తులు ధరించి, గొడుగు గాని టోపి గానీ పెట్టుకొని వెళ్లాలని సూచించారు. ఎండ దెబ్బ తగిలిన లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగి వైద్య సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలు, శిశువులు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రూపొందించిన "వడదెబ్బ నుండి రక్షించుకుందాం " అనే గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, వివిధ జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పాసు పుస్తకాలతో పాత లే ఔట్ల కబ్జా

- ప్రజావాణికి ఫిర్యాదులు

**టీ మీడియా మార్చి 10, హైదరాబాద్ :**

తండ్రులు అమ్మారు.. తనయులు వచ్చి పాసు పుస్తకాలు తమ పేరిట సృష్టించుకుని పాత లే ఔట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేసేస్తున్నారని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులందాయి. సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులందాయి. ఇందులో పాతలేఔట్ల ఆక్రమణలే ఎక్కువగా ఉన్నాయి. ఇందులో రహదారులు, పార్కులు కూడా ఉన్నాయని.. వీటిని కాపాడాలని పలువురు ఫిర్యాదులందజేశారు. లే ఔట్లలో రహదారులను కబ్జాచేయడం, పార్కులు కలిపేయడం వంటివి జరుగుతున్నాయని అన్నారు. అలాగే మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు అధికారాన్ని అడ్డం పెట్టుకుని కబ్జాచేస్తున్నారని.. వారిపై ఫిర్యాదు చేసినా స్థానిక అధికారుల నుంచి స్పందన ఉండటంలేదని పలువురు వాపోయారు.

# సరిహద్దుల్లో స్పెషల్ ఫోకస్

- గంజాయి స్మగ్లింగ్ పై ఉక్కు పాదం
- బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ

**టి మీడియా, మార్చి 10 , ఆదిలాబాద్ :**



మహారాష్ట్రకు ఆనుకొని ఉన్న ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో నిఘా ముమ్మరం చేసి గంజాయితోపాటు మాదకద్రవ్యాల నియంత్రణపై ఉక్కు పాదం మోపుతామని ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం సిరిసిల్ల జిల్లా నుండి బదిలీపై వచ్చిన నూతన ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఆదిలాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. సరిహద్దుల్లో చెక్ పోస్టుల వద్ద నిఘా మరింత ముమ్మరం చేసి గంజాయి రవాణా కు కళ్లెం వేస్తామని, అసా%శీ%ఘిక కార్యకలాపాలను నియంత్రిస్తామని స్పష్టం చేశారు.

### ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

ఆదిలాబాద్ ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులు దూరం చేస్తామని ఎస్పీ అన్నారు. రౌడీ షీటర్ల ఆగడాలు సహించేది లేదని స్పష్టం చేశారు. నూతన ఆలోచనలు, పోలీసు సంస్కరణలను పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మరింత చేరువ అవుతామన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా బదిలీపై వెళ్తున్న ఎస్పీ గౌస్ అల%శీ% కు పోలీసులు అధికారులు, వీడుకోలు పలికారు. గౌస్ అలం ఏడాది కాలంలో చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా క్రిమినల్ యాక్టివిటీస్ లేకుండా నేరాలను నియంత్రించడం, శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీచర్యలు తీసుకుంటామన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీకి అదనపు ఎస్పీ బి సురేంద్రరావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసీబుల్లా, ఇన్స్పెక్టర్లు సునీల్ రావు, కరుణాకర్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ తోట మల్లేష్ , పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు.



## క్రీడాకారినికు సన్మానం

**టీ మీడియా మార్చి 10, ఆత్మకూర్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళలందరినీ సన్మానించారు. అందులో భాగంగా ఆత్మకూర్ పట్టణ వాలీబాల్ క్రీడాకారిణి సమీనా బేగం కు జిల్లా ఉత్తమ క్రీడాకారిణిగా ప్రశంసా పత్రము మరియు షీల్డ్ అందజేసిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.



## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక

**టీ మీడియా, మార్చి 10, వనపర్తి బ్యూరో :**

సమాజంలో మహిళల విద్య వ్యాప్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన తొలి ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త, బీసీల ఆరాధ్య దైవం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక. సోమవారం ఉదయం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ నివాసం దగ్గర సభ్యులందరూ సమావేశమై సావిత్రిబాయి పూలే చిత్రం పటానికి దండ వేసి పూలతో ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులను మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడబిడ్డలకు విద్యా ప్రదాత అయిన సావిత్రి బాయి పూలే వారి చదువు చెప్పడమే కాక, కాక సాంఘిక దురాచారాలు పై పోరాడిన తొలి మహిళ అని, స్త్రీల హక్కులకై పోరాడి, సమాజానికి ఆదర్శ మహిళగా పేరు తెచ్చుకున్నరని, బీసీల ఆరాధ్య దేవత అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్,బీజేపీ నేత రాజనగరం రవి, పుట్టపాక బాలు, శివకుమార్, కృష్ణయ్య, నాగరాజు,రామస్వామి, పాల్గొన్నారు.

## మైసమ్మ నగర్ నూతన కమిటీ

**టీ మీడియా, మార్చి 10, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని మైసమ్మ నగర్ బి -బ్లాక్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులు . బస్వప్ప , జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, కోశాధి కారి శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, సంతోష్, రాములు, సాయి ,ప్రేమ్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఈ రోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.






## మౌంటెన్ సైక్లింగ్‌లో గోల్డ్ మెడల్

**టీ మీడియా, మార్చి 10, నర్వ :**


తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 9 వరకు రంగారెడ్డి జిల్లా కోహెడ అడవుల్లో జరిగిన 9వ రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో రాష్ట్ర నలుమూలల నుండి 242మంది బాలబాలికలు పాల్గొనగా, నారాయణపేట జిల్లా నుండి అధిక సంఖ్యలో 37 మంది బాల బాలికలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి 18 సంవత్సరాల లోపు జూనియర్ మహిళల10 కి.మీ మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన కూలి పని చేసే వెంకటయ్య అంజమ్మ పెద్ద కూతురు టి. అనూష గోల్డ్ మెడల్ సాధించారుడు, రాష్ట్ర అధ్యక్షుడు, ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అయిన పి. మల్లారెడ్డి, ఇండియా కోచ్ మ్యాక్సీ న్ వెల్ ,అబ్జర్వర్ పాషా, కార్యదర్శి విజయ్ కాంత్రావు చేతుల మీదుగా బంగారు పతకం, మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నదని జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి, కోచ్ విశ్రాంత పీఈటి బి. గోపాలం సంతోషాన్ని వ్యక్తపరుస్తూ విలేకరుల సమావేశంలో తెలిపారు. మౌంటెన్ సైక్లింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన టి. అనూష ఈనెల 28 నుండి 31 వరకు హర్యానా రాష్ట్రం పంచకుల అడవులలో జరుగు జాతీయ స్థాయి మౌంటెన్ పోటీలలో పాల్గొంటుందని బి.గోపాలం తెలిపారు. అలాగే16 సంవత్సరాలలోపు సైకిలింగ్ పోటీలలో త్రివేణి 4వ స్థానం, పల్లవి ఏడో స్థానం ,రాఘవేందర్ 10వ స్థానం, శ్రీపాద 16వ స్థానం, 14 సంవత్సరాలలోపు కె .అంబిక 7 వ స్థానం,సాక్షిత 8వ స్థానం, కే .మల్లీశ్వరి 9వ స్థానం, డి. అఖిల 15వ స్థానం ,జి .రమేష్ 20 వ స్థానం, రోహిత్ 28వ స్థానం ,18 సంవత్సరాలలోపు మమత 4వ స్థానం ,గాయత్రి 5వ స్థానం ,ఎలైట్ పురుషుల విభాగంలో కే .పరశురాములు 8వ స్థానం, ఎస్ .రమేష్ కుమార్ 9వ స్థానం, మాస్ మౌంటెన్ సైక్లింగ్ పోటీలలో పి. శ్రావణి 7వ స్థానం ,కే .గాయత్రి 5వ స్థానం ,అనూష 8వ స్థానం, రామాంజనేయులు 6వ స్థానం, రవి రాథోడ్ 15వ స్థానం, పవిత్ర 21వ స్థానం, సాధించినట్లు తెలిపారు. సేవలందిస్తున్న నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలమును రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయ్ కాంతారావు, ఇండియా కోచ్ మ్యాక్సీన్ వెల్, కోశాధికారి వెంకట నరసయ్య, శాలువా, మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు.

# దాహంతో ఇబ్బందులు




- గుక్కెడు నీటి కోసం బాటసారులు తిప్పలు
- టిఫిన్, టీ తాగితేనే నీళ్లు ఇస్తాం

**టీ మీడియా, మార్చి 10, వనపర్తి బ్యూరో :**



జిల్లాలో ఎండలు ముదురుతున్నాయి. వ్యవసాయ, సోర్లు బోర్లలో నీటి మట్టాలు తగ్గిపోతుండటంతో సాగు, తాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానం ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి ప్రయాణించే వారికి, మండల, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికే కాకుండా వారాంతపు సంతకు వచ్చే అమ్మకం దారులకు గుక్కెడు తాగునీటి పరంగా ఇబ్బందులు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు చలి వేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.నిత్యం వివిధ ఊళ్ళ నుంచి జిల్లా కేంద్రానికి జనం వివిధ అవసరాల కోసం రాక పోకలు కొనసాగిస్తుంటారు. గంటల తరబడి తమ అవసరాలు తీర్చుకునేం దుకు ఎదురుచూడాల్సి వస్తుంది. కూరగాయల అమ్మకం దారులు జిల్లాలో రోజూ ఏదో ఒక గ్రామ వారాంతపు సంతకు వెళ్తూంటారు. ఈ సమయంలో దాహం వేస్తే హోటళ్ల నిర్వాహకులు ఉచితంగా నీళ్లు ఇచ్చేందుకు ఇష్టపడరు.మనకు ఇష్టం లేకున్నా టిఫిన్ లేదా టీ తాగితేనే నీళ్లు ఇస్తామనే పరిస్థితులు ఉన్నాయి. వీటిని పరిగణలోకి తీసుకోని ప్రభుత్వం వేసవి కాలంలో ప్రతి పంచాయతీ, మున్సిపల్ అధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి. జన సంచారం ఉండే కొత్త బస్టాండ్, పాత బస్టాండు, రాజీవ్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌరస్తా, మున్సిపాలిటీ, ప్రభుత్వ కార్యాలయం దగ్గర నడికూడలిలో ప్రత్యేకంగా షెడ్డు నిర్మించి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఇందులో రోజుకొకరు చొప్పున గ్రామ పంచాయతీ , మున్సిపల్ సిబ్బంది విధులు నిర్వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. జిల్లాలో ఎండలు తీవ్రమవుతున్నాయి. రానున్న రోజుల్లో ఇది మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో తక్షణమే ఊరూరా గ్రామ పంచాయతీ , మున్సిపల్ అధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరుతున్నారు. కొన్ని గ్రామాల్లో హోటళ్లు ఉండని పరిస్థితులు ఉన్నాయి. గేట్ల వద్ద ఇచే పరిస్థితి సకాలంలో బస్సులు రాకపోతే దాహంతో ప్రయాణికులు తల్లడిల్లిపోయే పరిస్థితులు ఉన్నాయి. అంతే కాకుండా బస్టాండ్ల లోనూ త్రాగునీటి వసతులు లేవు. కొత్త బస్టాండ్ లో ఒక నల్ల ఉంది అది అపరిశుభ్రంగా ఉంటుంది. ఇక్కడ చేతులు కడుక్కోవాలన్న జాగుప్సాకరమ నిపిస్తుంది . వీటన్నింటిని గుర్తించి తక్షణమే చలి వేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా బస్టాండ్లలో ప్రత్యేకంగా తాగునీటి వసతి కల్పనకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని గ్రామీణ ,మండల, జిల్లా వాసులు కోరుతున్నారు.



## ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా మార్చి 10 దేవరకద్ర :**

దేవరకద్ర నియోజకవర్గందేవరకద్ర మున్సిపాలిటీ మినిగోని పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం తో మినిగోని పల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది .బిఆర్ఎస్ పదేళ్ల దుర్మార్గ పాలన లో గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని గత ప్రభుత్వంపై మండిపడ్డ గ్రామ ప్రజలు. ఇచ్చిన మాట మేరకు ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి, స్థానిక ఎమ్మెల్యే జియంఆర్ కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.దేవరకద్ర మండలం మినిగొని పల్లి గ్రామంలో 4 కోట్ల 10 లక్షలతో మంజూరైన 82 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి నేడు ( బుడుగ జంగం శాంతయ్య, వడ్డే మాసమ్మ, జోగి సుశమ్మ, కుమ్మరి అరుణ, వడ్డే నాగేంద్రమ్మ, హరిజన్ కదిర సత్యమ్మ, వెంకటమ్మ) ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, భూమి ఉన్న రైతులకు రైతు భరోసా, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తున్నామని అన్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలను ఉపేక్షించం

- రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా

**టి మీడియా, మార్చి 10 ,గోదావరిఖని:**



శాంతిభద్రతల పరిరక్షణ కోసం 24 గంటలు పని చేస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన సీపీగా నియమితులైన అంబర్ కిషోర్ ఝా మొదటగా సాయుధ పోలీసుల వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నూతన -టె-క్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తామని, ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతామన్నారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల ప్రజల సహకారంతో ముందుకెళ్తామన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ.. చట్ట పరిధిలో సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటు-లో ఉన్న డీసీపీలతోపాటు- తనను కూడా నెరుగా కలవొచ్చని వారికి అండగా పనిచేస్తామన్నారు.కాగా, 2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్‌డీగా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు- 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు.ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్‌గా నియమించబడ్డారు. అంతకుముందు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఏఆర్ ఏసీపీలు, ఆర్ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## వడ్లకు బోనస్ చెల్లించాలి

- బీజేపి నాయకుల డిమాండ్

**టీ మీడియా ,మర్చి 11,ఎండపల్లి:**

బీజేపి పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు .ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము రాంబాబు, మండల అధ్యక్షులు రావు హన్మంతరావు మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని,ఇప్పుడు రైతులకు అన్యాయం చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా సన్న వడ్లు పండించిన ప్రతి ఒక్క రైతుకి క్వింటల్ కు 500, రూపాయల బోనస్ ఇస్తా అన్న కాంగ్రెస్ సర్కార్, కొంతమంది రైతులకు మాత్రమే బోనస్ చెల్లించారాని, మిగితా రైతులకు కూడ వెంటనే బోనస్, రైతుల ఖాతాల ల్లో వేయాలని,పంట చేతికి వచ్చే సమయంలో పొలాలకు సాగు నీరు అందక పొలాలు ఎండి పోతున్నాయి అని గత్యంతరం లేఖ ఏమిచేయాలో అర్థం కానీ పరిస్థితిలో పశువులకు మేతగా వేస్తున్నారు అని సాగు నీరు అందించి రైతుని కాపాడాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమం లొ రైతులు నాయకులు పాల్గొన్నారు.

# మాదిగ నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం

- మాటిచ్చి తప్పిన ముఖ్యమంత్రి

**టీ మీడియా, మార్చి 10, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో మర్రికుంట ధర్నా చౌక్ దగ్గర ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. మాదిగ నిరుద్యోగులతో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటం.నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాటిచ్చి తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమ కార్యాచరణలో భాగంగావర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తు, మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరుగు నిరసన దీక్షను వనపర్తి జిల్లా దళిత సంఘం నాయకులు ప్రారంభించారు. .ఈ కార్యక్రమంలో అజ్జాపాగ లక్ష్మణ్ మాదిగ ,ఎంఎస్పి వనపర్తి జిల్లా కన్వీనర్మంద నరసింహ మాదిగ ,ఎంఎస్పి వనపర్తి జిల్లా నాయకులుగంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త తగుల వెంకటస్వామి మాదిగ ,ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు గంధం నాగరాజు మాదిగ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు, జోగు శాంతన్న మాదిగ ,మాజీ సర్పంచ్ తాడుపర్తి ,డాక్టర్ భగవంతు , ఎంఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు గంధం కృష్ణయ్య మాదిగ ,,గద్వాల ఆంజనేయులు ,జిటి శ్యామ్, కుమార్ మాదిగ ,కొత్తకోట మండలం నాయకులురాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

